క్లుప్తంగా

మౌలిక వసతులు కల్పించండి: సీపీఓ



అంతారం గ్రామ పంచాయతీలో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌ఓ మాన్యనాయక్

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామ మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు లేకుండా చేడాలని మండల ప్రత్యేకాధికారి సీపీఓ మాన్య నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అంతారం గ్రామ పంచాయతీని సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. సమస్యల్ని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కార్యదర్శి యాదగిరికి సూచించామన్నారు.

చెక్కులు అందజేత



చేగుంటలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తున్న బీజేపీ నాయకులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటతో పాటు పలు గ్రామాల్లో బీజేపీ నాయకులు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో ఎంపీ రఘునందన్‌రావు చొరవతో 21 మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను వారి గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబీకులకు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం గణేశ్, భోగరాజు, సాయిబాబా, రవి, వేణు, రాములు, మాజీ సర్పంచ్ నాగభూషణం పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు ప్రకటించాలి



నర్సాపూర్‌లో పీఆర్‌టీయూ సభ్యత్వం నమోదు చేస్తున్న సంఘం నాయకులు

నర్సాపూర్: ఉపాధ్యాయులకు రావాల్సిన ఐదు పెండింగ్ డీఏలు ప్రకటించాలని పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీనారాయణ, సామ్యానాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభించి మాట్లాడారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించి పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల నిర్వహణకు గ్రాంట్స్ విడుదల చేసినందుకు వారు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీరాయణ, సామ్యానాయక్, సంఘం నాయకులు వీరేశం, లాలు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్‌కు నివాళి

తూప్రాన్: ప్రజాయుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతిని తూప్రాన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, మత్స్యశాఖ డైరెక్టర్ దేవేందర్, కాంగ్రెస్ పట్టణ యూత్ అధ్యక్షుడు నాగరాజుగౌడ్, నర్సింగ్, సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కోటి పుష్పార్చన



కోటి పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేట ఆత్మనంద ఆశ్రమంలోని లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో కొనసాగుతున్న కోటి అర్క (జిల్లేడు) పూలతో పుష్పార్చనలో రెండోరోజు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని పుష్పాలు సమర్పించారు. ఉదయం గణపతి పూజ, అభిషేకం అలంకరణ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మానంద ఆశ్రమం పీఠాధిపతి రాజయోగి వెంకటస్వామి పాల్గొని భక్తులకు సందేశాలు ఇచ్చారు.

జయశంకర్ సేవలు మరువలేం

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రొ.జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌ల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి, ఆయన చేసిన సేవలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరువలేరని పలువురు వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో నివాళులు అర్పిస్తున్న ఎస్‌ఐ రాజు, సిబ్బంది



చేగుంట(తూప్రాన్): పులిగుట్ట తండాలో..



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో..



కొడిపల్లి ఎస్టీగురుకుల పాఠశాలలో..



టేక్మాల్‌లో జయశంకర్ విగ్రహం వద్ద ..



చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగిలో..



పెద్దశంకరంపేటలో..

నిజాంపేట మండలాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

నిజాంపేట(మెదక్): నిజాంపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని నందిగామలో స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా నందిగామ పాఠశాలల్లో, బాట పోచమ్మ ఆలయం వద్ద మొక్కలను నాటారు. అనంతరం నందిగామ, కల్వకుంట గ్రామాల్లో పలువురు మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే కల్వకుంట గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు అందజేస్తున్నది సొంత నిధులని, మరణించిన వారు కాంగ్రెస్ కార్యకర్తలని ఈ కుటుంబాలను కాపాడుకునే బాధ్యత తనపై ఉందన్నారు. కల్వకుంట నుంచి నార్లాపూర్ వరకు బస్సు నడిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోవిందు, ఎంపీడీఓ రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ భిక్షపతి, ఆర్‌ఐ గంగాధర్‌గౌడ్, కార్యదర్శులు ఆరీఫ్ హుస్సేన్, యాదవ లక్ష్మి, ప్రశాంత్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మారుతి, మహేందర్, వెల్దుర్తి వెంకటేశ్‌గౌడ్, నసీరుద్దీన్, లింగస్వామి, బాలయ్య, అమరసేనరెడ్డి పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న ఎమ్మెల్యే రోహిత్

పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా మంగళవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ బాలికల ఉన్నత పాఠశాలలో పారిశుద్ధ్య పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే విద్యార్థులు వ్యాధుల బారీన పడే అవకాశం ఉందన్నారు. అనంతరం ఆయన పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. చైర్మన్ వెంట సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

తల్లిపాలే బిడ్డకు అమృతం



అల్లాదుర్గం(మెదక్): గడిపెద్దాపూర్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్



నార్సింగిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం తల్లిపాల వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎల్లం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్ తండాలో ..

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత

పెద్దశంకరంపేట(మెదక్): మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని తహసీల్దార్ గ్రేస్‌బాయి, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా అన్నారు. మంగళవారం స్థానిక పీహెచ్‌సీతో పాటు ఆయా గ్రామాల్లో అధికారులు, గ్రామస్తులతో కలిసి మొక్కలను నాటారు. స్వచ్ఛదనం – పచ్చదనంలో అందరూ భాగస్వాములు కావాలని, గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామకార్యదర్శులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పెద్దశంకరంపేటలో మొక్కలు నాటుతున్న అధికారులు

హరితహారం చెట్ల నరికివేత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలోని రూప్లా పంచాయతీలో హరితహారం చెట్లను నరికివేశారని తండావాసులు ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్ల క్రితం హరితహారంలో భాగంగా కొత్తపేట చౌరస్తా వద్ద నాటిన మొక్కలు పెరిగినప్పటికీ మంగళవారం నరికివేశారన్నారు. మొక్కల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే పలువురు నరికివేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయం గురించి ఎంపీఓ తిరుపతిరెడ్డిని వివరణ కోరగా.. హరితహారం చెట్లను తొలగించలేదని, మురికికాల్వ కోసం పైపులు వేసేందుకు ఇతర చెట్లు అడ్డురావడంతో నరికివేశామని తెలిపారు.



నరికివేసిన చెట్లు

పారిశుద్ధ్యంపై అశ్రద్ధ తగదు

- డీఎల్‌పీఓ సురేష్‌బాబు

టేక్మాల్(మెదక్): గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అశ్రద్ధ చేయొద్దని డీఎల్‌పీఓ సురేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రం టేక్మాల్‌లో స్వచ్ఛదనం – పచ్చదనం పనులను పరిశీలించారు. స్థానిక చౌడమ్మ కుంట కట్టపై ఈత మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రియాజొద్దీన్, ఏపీఓ పాల్ పంచాయతీ, కార్యదర్శి రాకేష్ కుమార్, టీఏ లక్ష్మయ్య, ఎఫ్‌ఏ రాములు తదితరులు పాల్గొన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని మంగళవారం డీఎల్‌పీఓ సాయిబాబా పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. దీంతో పాటు ఎంపీడీఓ శ్రీనివాస్ మండలంలోని కొడిపల్లి, కూకుట్లపల్లి, భుజిరంపేట, మనంతయపల్లి తండాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఉమాదేవి పేర్కొన్నారు. అందులో భాగంగానే మాసాయిపేట మండలం హకింపేటలో హల్దీ కుడి కాల్వపై ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీఓ రాజు, కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కొడిపల్లిలో మొక్కలు నాటుతున్న డీఎల్‌పీఓ సాయిబాబా

నందిగామలో..

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని నందిగామ గ్రామంలో రెండో రోజు నీటి నాణ్యతను మండల ప్రత్యేకాధికారి గోవింద్ పరిశీలించారు. మిషన్ భగీరథ ఏఈ భిక్షపతితో కలిసి ఇంటింటికీ తిరిగి నీటి నాణ్యత పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజిరెడ్డి, ఏపీఓ ప్రవీణ్, కార్యదర్శులు యాదవలక్ష్మి, ఎండీ ఆరిఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

కొడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కొడిపల్లిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని డీఎల్‌పీఓ సాయిబాబా పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయం వద్ద వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ కలీముల్ల, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ రూరల్: మాడాపూర్‌లో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: ఎమ్మెల్యే సునీతారెడ్డి

నర్సాపూర్ రూరల్: పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటి సంరక్షించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ప్రజలకు సూచించారు. మండలంలోని మాడాపూర్‌లో స్వచ్ఛదనం – పచ్చదనంలో పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కౌల్దారం(నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం నిర్వహించారు.

ఎస్సీ డిక్లరేషన్‌కు నిధులు కేటాయించాలి

నర్సాపూర్: చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని బీజేపీ ఎస్సీ మోర్చా మండలాధ్యక్షుడు కృష్ణ పలువురు నాయకులతో కలిసి మంగళవారం మండల తహసీల్దార్ కమలాద్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు మల్లేశ్, మహేశ్, సురేష్, సాయిలు జలందర్, హరికృష్ణ, ఉన్నారు.

హామీని వెంటనే అమలు చేయండి

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని కోరుతూ తహసీల్దార్ మన్నన్‌కు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు వినతిపత్రం అందించారు. బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో దళిత సమాజానికి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకన్న, శ్రీను, దశరత్, మధు, పోచయ్య, నర్సింలు ఉన్నారు.

యువతకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

కొడిపల్లి(నర్సాపూర్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఎస్సీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం కొడిపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్, మండల కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలని బీజేపీ ఎస్సీ మోర్చా మాసాయిపేట మండలాధ్యక్షుడు బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ జ్ఞానజ్యోతికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు వేణు గోపాల్, టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేటలో వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

పాపన్నపేట(మెదక్): ఎస్సీ డిక్లరేషన్‌లో అంబేడ్కర్ అభయ అస్త్రం కింద ప్రతీ కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థిక సాయం చేయాలని బీజేపీ నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ సన్మానం



నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని కె. వెంకటపూర్ గ్రామంలో మంగళవారం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పాఠశాలలో చదువు చెప్పిన ఉపాధ్యాయురాలు మమత, స్రవంతి బదిలీపై వెళ్లడంతో వారిని ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్యామల, గ్రామ నాయకులు దయాకర్, సిద్ధి రాములు, కై లాష్, పెంటయ్య, ఉపాధ్యాయులు పరమేశ్వర్, ప్రణవి, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ దిగుబడికి జీవన ఎరువులు వాడండి

చిన్నశంకరంపేట(మెదక్): పంట ఎదుగుదలకు మంచి దిగుబడి సాధించడానికి క్రిష్ మిత్రమ్ జీవన ఎరువులను వాడాలని నార్సింగి వ్యవసాయ విస్తరణ అధికారి విజృంభణ అన్నారు. మంగళవారం నార్సింగి మండలంలోని నర్సంపల్లిలో పంటల సాగును పరిశీలించి వ్యవసాయదారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంటల నిర్వహణలో ఫాస్పరస్‌తో కరిగే బ్యాక్టీరియా కూడా మొక్కల పెరుగుదలకు సహాయపడుతుందన్నారు. క్రిష్ మిత్రమ్ జీవన ఎరువులు కృషి విజ్ఞాన కేంద్ర, తునికితో పాటు నార్సింగి రైతువేదికలో అందుబాటులో ఉన్నాయన్నారు.



◆ నివాళి

చిన్నశంకరంపేట(మెదక్): దుబ్బాక దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి వర్ధంతి సందర్భంగా నార్సింగి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నార్సింగి మండలాధ్యక్షుడు మైలారం బాబు, బీఆర్‌ఎస్ నాయకులు జీవన్, సిద్దు, సుదీర్‌గౌడ్, బాషానాయక్, ముజీద్ పాషా పాల్గొన్నారు.

◆ రైతుబీమా గడువు నేడు ఆఖరు

పెద్దశంకరంపేట(మెదక్): రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం బుధవారం వరకు గడువు పొడిగించినట్లు ఇన్‌చార్జి ఏఓ యాదగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

◆ సద్వినియోగం చేసుకోవాలి

శివ్వంపేట(నర్సాపూర్): సీఎంఆర్‌ఎఫ్ నిధులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ హరికృష్ణ అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో వెల్దుర్తి మాజీ జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

◆ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిళ్లు దగ్ధం



చిలప్‌చెడ్(నర్సాపూర్): షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని సోమక్కపేట్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైంది. దీంతోపాటు ఇంటి పత్రాలు, అప్పు తెచ్చిన కొంత నగదు, ఫర్నీచర్, బియ్యం, దుస్తులు పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితుడు కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు.

◆ శాంపిల్స్ సేకరణ



రామాయంపేట(మెదక్): స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మున్సిపల్ సిబ్బంది వాటర్ ట్యాంకులకు క్లోరినైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 19 వాటర్ ట్యాంకుల శాంపిల్స్ సేకరించారు. మున్సిపల్ ఏఈ సాయిరాంరెడ్డి, మేనేజర్ శ్రీనివాస్, పంప్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

◆ సన్మానం

పాపన్నపేట(మెదక్): ఏడుపాయల అభివృద్ధికి చైర్మన్ బాలాగౌడ్ చేసిన కృషి అమోఘమని ఈఓ కృష్ణ ప్రసాద్ అన్నారు. పాలక మండలి పదవీ కాలం పూర్తయిన సందర్భంగా వారిని సన్మానించారు. అలాగే అసిస్టెంట్ మధుసుదన్‌రెడ్డిని కూడా సన్మానించారు.